# స్కీంలు కావాలా? కాంగ్రెస్ స్కాంలు కావాలా?



ధర్మారం: కమ్మర్‌ఖాన్‌పేట ప్రచారంలో ధర్మపురి బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్

- ప్రజలు నిర్ణయించుకోవాలి
- ధర్మపురి అభ్యర్థి, రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్

ధర్మారం, నవంబర్15: 'ఉమ్మడి రాష్ట్రాన్ని యాభై ఏండ్లు పాలించిన కాంగ్రెస్ అభివృద్ధిని విస్మరించి కుంభకోణాలకు పాల్పడద్దది. కానీ సీఎం కేసీఆర్ తొమ్మిదేండ్ల పాలనలో అనేక పథకాలు తెచ్చి అన్ని వర్గాలకు మేలు జరిగింది. ప్రజలు ఆలోచించాలి స్కాంలు చేసే కాంగ్రెస్ కావాలా? స్కీంలు తెచ్చిన బీఆర్ఎస్ కావాలో తేల్చుకోవాలి' అంటూ ధర్మపురి బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్ పిలుపునిచ్చారు. బుధవారం ధర్మారం మండలం కమ్మర్‌ఖాన్‌పేట, లంబాడీతండా ( బీ), కొత్తూరు గ్రామాల్లో ముమ్మర ప్రచారం చేశారు. ఆయా గ్రామాల్లో ప్రజలు బ్రహ్మరథం పట్టారు. మహిళలు మంగళ హారుతులు ఇచ్చి స్వాగతించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. ఉమ్మడి పాలనలో కాంగ్రెస్ నాయకుల వివక్షతోనే తెలంగాణకు తీరని అన్యాయం జరిగిందని మండిపడ్డారు. కేవలం రూ. 200 పింఛన్ ఇచ్చి చేతులు దులుపుకున్నదని విమర్శించారు. మౌలిక వసతుల కల్పనలో విఫలమైందని దుయ్యబట్టారు. కానీ ఇప్పుడు హస్తంపార్టీ నాయకులు ఓట్ల ముందర ఊర్లళ్లకు వచ్చి 'అదీ చేస్తాం..ఇదీ చేస్తాం' అంటూ మాయ మాటలు చెబుతున్నారని దుయ్యబట్టారు. వారిని నమ్మి పొరపాటున ఓటేస్తే మన బతుకులు ఆగమవుతాయన్నారు. పింఛన్లు పెంచిన, రైతుబంధు, 24 గంటల కరెంట్ ఇస్తున్న కాంగ్రెస్‌ను ఆదరించాలని కోరారు. తనను మళ్లీ గెలిపిస్తే బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలోని హామీలతో పాటు ప్రజల సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ప్రజలు విజ్ఞతతో ఆలోచించి కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ ఎంపీపీ ముత్యాల కరుణశ్రీ, జడ్పీటీసీ పూస్కూరు పద్మజ, లంబాడి తండా (బి), కొత్తూరు సర్పంచులు భూక్య చంద్ర నాయక్, తాళ్ల మల్లేశం గౌడ్, ఎంపీటీసీ భూక్య సరిత– రాజు నాయక్, ప్యాక్స్ చైర్మన్లు ముత్యాల బలరాంరెడ్డి, నోముల వెంకట్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, వైస్ ఎంపీపీ మేడవేని తిరుపతి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాచూరి శ్రీధర్,పార్టీ అధికార ప్రతినిధి గుర్రం మోహన్‌రెడ్డి, ఆర్‌బీఎస్ జిల్లా సభ్యుడు పూస్కూరు రామారావు, మండల కోఆర్డినేటర్ పాకాల రాజయ్య, నాయకులు ఉప్పుల శ్రీనివాస్, అజ్మీర తిరుపతి నాయక్, బానోతు శ్రీనివాస్ నాయక్, గుజ్జేటి కనకలక్ష్మి, అజ్మీరా మల్లేశం, గుజ్జుల మహేందర్‌రెడ్డి,గు జ్జుల వెంకట్‌రెడ్డి, దాసరి స్వామి, పెట్టెం అంజి, మెంగెని అంజయ్య, జవ్వాజి మంజుల, నునావత్ భాస్కర్ నాయక్, బానోతు రాజేశం నాయక్, ఆవుల శ్రీనివాస్, కొత్త మోన్, పాక వెంకటేశం, సల్వాజీ మాధవరావు, రాగుల చిన్న మల్లేశం పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ గాలి.. కాంగ్రెస్ ఖాళీ

- మంథని గులాబీ పార్టీలో చేరికల జోష్
- తాజాగా కాంగ్రెస్, రజకసంఘం నేతల రాక
- పుట్ట మధూకర్‌కు పెరుగుతున్న మద్దతు
- గెలుపు దిశగా దూసుకెళ్తున్న కారు

**మంథని నియోజకవర్గంలో బీఆర్ఎస్ గాలి వీస్తున్నది.. రోజురోజుకూ బలం పుంజుకుంటుండగా కాంగ్రెస్ ఖాళీ అవుతున్నది. ఊరూరా బీఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధూకర్‌కు మద్దతు పెరుగుతున్నది.కేసీఆర్ సర్కారు చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలతో గులాబీ పార్టీలో చేరికల జోష్ కనిపిస్తున్నది. ప్రచారానికి సైతం ప్రజానీ కం బ్రహ్మరథం పడుతుండడంతో వెరసీ 'కారు' జెట్‌స్పీడ్‌తో గెలుపు దిశగా దూసుకెళ్తున్నది.**



మంథని: పుట్ట మధూకర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరిన నగరంపల్లికి చెందిన యువకులు

మంథని, నవంబర్ 15: పెద్దపల్లి జిల్లాలోని మంథని నియోజకవర్గ బీఆర్ఎస్‌లో అన్ని వర్గాలు, పార్టీల నాయకులు చేరుతున్నారు. మంథని, ముత్తారం, రామగిరి, కమాన్‌పూర్, మల్హార్, కాటారం, మహాముత్తారం, మహదేవవపూర్, పంకెల మండలాల్లోని ఆయా గ్రామాలకు చెందిన కాంగ్రెస్, బీజేపీ పార్టీల నాయకులతో పాటు గ్రామస్తులు, యువకులు, మహిళలు పెద్ద ఎత్తున పార్టీలోకి వస్తున్నారు. ప్రభుత్వ పథకాలతో పాటు నియోజకవర్గంలో పుట్ట మధూకర్ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి ఆయన నాయకత్వాన్ని బలపరుస్తున్నారు. అలాగే కాంగ్రెస్, బీజేపీ, టీడీపీ పార్టీల్లో ఎన్నో ఏళ్లుగా పని చేసి తగిన గుర్తింపు లేక నిరాశతో ఉన్న వారు సైతం కారు పార్టీకి జైకొడుతున్నారు. తాజాగా మంథనిరాజగృహలో రామగిరి మండ లం సింగిరెడ్డిపల్లెకు చెందిన యువకులు, ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు చింతం కొమురయ్య, చింతం రాజేశం, కట్ల మధూకర్, జంబోద్ సత్తయ్య, శ్రీధర్, సంతోష్, కుమ్మరి లక్ష్మయ్య వేర్వేరుగా బీఆర్ఎస్ లో చేరగా వీరికి పుట్ట మధూకర్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అదే విధంగా ఎన్నికల ప్రచారంలో మల్హార్ మండలంలో పర్యటించిన మధూకర్ సమక్షంలో కమాన్పూర్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, రజక సంఘం నాయకుడు జంగపెల్లి ఎల్లయ్యతో పాటు మరో 20 మంది కార్యకర్తలు, మంథని మండలం నగరంపల్లికి చెందిన వార్డు మెంబర్, యువ నాయకుడు నరిగే శశికుమార్‌తో పాటు మరో 20 మంది యువకులు, మల్హార్ మండలం మల్లారం గ్రామ పంచాయతీ పరిధిలోని దబ్బగట్టుకు చెందిన దాదాపు 50 మంది యువకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వీరందరికి పుట్ట మధూకర్ బీఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా రాత్రి, పగలు అనే తేడా లేకుండా పని చేయాలని దిశా నిర్దేశం చేశారు.



రామగిరి : నవాబ్ పేట ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న పుట్ట మధూకర్

# మీకు కష్టమొస్తే.. కన్నీటి బొట్టు నవుతా

- ఊరూరా నా అంబులెన్సును తిప్పించిన..
- సీఎం కేసీఆర్ అవకాశమిచ్చిండు.. ఆశీర్వదించండి
- మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్

రామగిరి, నవంబర్ 15: మీకు కష్టమొస్తే. కారే కన్నీటి బొట్టునవుతా. ఇన్నాళ్లు మీరు పదవి ఇవ్వకపోయినా మీ మధ్యనే ఉన్న. అందుకే ఎవరికీ ఎప్పుడు ఏ కష్టమొస్తుందో అని ప్రతి గ్రామానికి పుట్ట మధు అంబులెన్సును తిప్పించిన. మీ పిల్లలు ఆకలితో బడిలో ఉండకూడదని నా తల్లి ట్రస్టు పేరు మీద మధ్యాహ్న భోజనం పెట్టిన... మరి 40 యేళ్లు మీరు ఓటు వేసిన నాయకుడు తన కుటుంబాన్ని పట్టించుకున్నాడే గానీ.. మిమ్మల్ని ఏనాడైనా ఆప్తులుగా చూశాడా ? ఒక్కసారి ఆలోచన చేయండి. అని పుట్ట మధూకర్ ప్రజలను అభ్యర్థించారు. రేపు మీ పిల్లలకు హైదరాబాద్‌లో ఉచితంగా హాస్టల్ వసతి కల్పించేందుకు కూడా ఏర్పాట్లు చేస్తున్న... సీఎం కేసీఆర్ ఈసారి మరోమారు నాకు అవకాశం ఇచ్చిండు. మీ బిడ్డగా ఆశీర్వదించి నన్ను గెలిపించాలని కోరారు. మండలంలోని నవాబ్‌పేట, బేగంపేట గ్రామాల్లో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ ఒక్కసారి అవకాశం ఇస్తేనే రోడ్లు వేయించానని, పథకాలను ఇంటింటికీ అందించానని చెప్పారు. కాంగ్రెస్‌ను నుంచి ప్రాతినిధ్యం వహించిన నాయకులు మాత్రం ఆస్తులను కూడబెట్టి అభివృద్ధిని విస్మరించారని మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉంటేనే ప్రజలకు గొప్ప భవిష్యత్ ఉంటుందన్నారు. కేవలం రైతులకో, మరే వర్గానికో గాకుండా యావత్తు రాష్ట్ర ప్రజలు లబ్ధి పొందేలా ఉందన్నారు. రాష్ట్ర రాజకీయాల్లోనే పెనుమార్పులు సృష్టించేలా ఉందన్నారు. రాష్ట్ర ప్రగతికి ఉపయోగపడే విధంగా మ్యానిఫెస్టోను తీర్చిదిద్దారన్నారు. ఆసరా పెన్షన్ దారులకు ఇప్పుడున్న రూ.2వేల పెన్షన్‌ను రూ.5వేలకు, దివ్యాంగులకు రూ.6వేలకు, రైతుబంధు ఇప్పుడు రూ.10వేలు ఉండగా, దాన్ని రూ.16వేలకు పెంపు వంటితో సబ్బండ వర్గాలకు అండగా నిలుస్తుందన్నారు. అర్హులైన పేద మహిళలకు ప్రతి నెల రూ.3వేలు జీవన భృతి అందించేందుకు సౌభాగ్య లక్ష్మీ వంటి కొత్త పథకంను ప్రణాళికలో రూపకల్పన చేసిన సీఎం కేసీఆర్ మహిళల పట్ల తనకున్న గొప్ప మనసును చాటుకున్నారన్నారు. గత ఎన్నికల ముందు మ్యానిఫెస్టోలో లేని ఎన్నో పథకాలను కూడా అమలు చేశారని చెప్పారు. ప్రజలు ఆలోచించాలని అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ మాదరవేన శారద, కమాన్‌పూర్ ఏఎంసీ చైర్మన్ దాసరి రాయలింగు, వైస్ ఎంపీపీ కాపురబోయిన శ్రీదేవి, గ్రామ సర్పంచ్‌లు బుర్ర పద్మ శంకర్ గౌడ్, గాజుల ప్రశాంతి, ఎంపీటీసీ మారగోని కరుణ కుమారస్వామి, బీఆర్ఎస్ నాయకులు గాజుల ప్రసాద్, కట్ట శ్రీనివాస్, రాచకొండ లక్ష్మణ్, ఉదరి సదానందం తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లోకి దళిత మోర్చా మండలాధ్యక్షుడు

### పెద్దపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి దాసరి సమక్షంలో చేరిక



సుల్తానాబాద్ రూరల్: పార్టీలో చేరిన వారితో పెద్దపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి

కాల్వశ్రీరాంపూర్, నవంబర్15: బీజేపీ నేత గుజ్జుల రామకృష్ణారెడ్డి వర్గీయులు ఆ పార్టీకి గుడ్‌బై చెప్పి బీఆర్ఎస్‌లోకి వస్తున్నారు. దళితమోర్చా మండలాధ్యక్షుడు పురుషోత్తం, అనిల్ బుధవారం పెద్దపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి సమక్షంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ లో చేరారు. ఈ సందర్భంగా ఆయన గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఇక్కడ కిష్టంపేట గ్రామ అధ్యక్షుడు అనవేన సురేశ్, ఆర్బీఎస్ కోఆర్డినేటర్ దానవేన రవీందర్, నాయకులు పురుషోత్తం రవి తదితరులు ఉన్నారు.

**సుల్తానాబాద్ మండలంలో**

సుల్తానాబాద్ రూరల్, నవంబర్15: సుల్తానాబాద్ మండలం ఐతరాజ్‌పల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామానికి చెందిన పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్దపల్లి ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. చేరిన ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఇక్కడ గ్రామ సర్పంచ్ దేవమ్మ వెంకన్న, ఎంపీటీసీ ఎర్రం విజయరమణారెడ్డి, నాయకులు దీకొండ భూమేష్ కుమార్, మధుసూదన్‌రెడ్డి, రమణారెడ్డి, సత్యనారాయణరెడ్డి, తిరుపతి, లావణ్య, పోశమల్లు తదితరులున్నారు.